క్లుప్తంగా

అన్నసమారాధన



గుడివాడ టౌన్: స్థానిక 7వ వార్డు కొత్తపేటలో విజయదుర్గ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం భారీ అన్నసమారాధన జరిగింది. దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిసిన సందర్భంగా శాంతి నిమిత్తం ఈ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నసమారాధన ప్రారంభించారు. తొలుత అమ్మవారి దేవస్థానంలో నాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, పాల్గొన్నారు.

90 మందికి గుండె వైద్య పరీక్షలు



తోట్లవల్లూరు: గుండె జబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ గుండె వైద్య నిపుణుడు డాక్టర్ విజయచైతన్య సూచించారు. మెడ్‌స్టార్ హాస్పిటల్(విజయవాడ) ఆధ్వర్యాన తోట్లవల్లూరులో ఉచిత గుండె వైద్యశిబిరం ఆదివారం జరిగింది. ఈ శిబిరంలో 90 మందికి డాక్టర్ విజయచైతన్య గుండె పరీక్షలు నిర్వహించారు. ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహించటంతోపాటు మందులను అందజేశారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తమ్మన ఉమామహేశ్వరరావు, మెడ్‌స్టార్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్



గుడివాడ టౌన్: పట్టణంలో అలజడి సృష్టించినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా సహించేది లేదని టూటౌన్ సీఐ బి. తులసీధర్ అన్నారు. ఆదివారం స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొడవలు, అల్లర్లకు పాల్పడితే శిక్షలు పెరుగుతాయే తప్ప ప్రయోజనం ఉండదన్నారు. అలా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందరిపై పోలీసుల నిఘా ఎప్పుడూ ఉంటుందని తెలపారు. సమాజంలో మంచి ప్రవర్తన కనబరిస్తే రౌడీషీట్ తొలగించే అవకాశం కూడా ఉంటుందన్నారు.

నేత్ర వైద్య శిబిరం



గుడివాడ టౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు పంచకర్ల వెంకట్(కొండ) నేతృత్వంలో ఆదివారం రూరల్ మండలం వలివర్తిపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 150 మందికి పరీక్షలు నిర్వహించగా 37 మందికి కళ్లజోళ్లు అవసరమైనట్లు గుర్తించారు. మరో 15 మందికి ఆపరేషన్లు అవసరం కాగా గుడివాడ లయన్స్ మల్టీ సర్వీస్ సెంటర్ బొమ్ములూరులో ఉచితంగా ఆపరేషన్లు చేసేందుకు క్లబ్ సంసిద్ధత వ్యక్తం చేసినట్లు పంచకర్ల వెంకట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు విస్సంశెట్టి కృష్ణకిషోర్, కోశాధికారి వేణుగోపాల స్వామి, జోన్ చైర్మన్ అడబాల అప్పారావు, క్లబ్ సభ్యులు దండెం శివ, వెంపటి సైమన్, తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌ల పంపిణీ



మండవల్లి: భైరవపట్నం శుభం ఫంక్షన్ హాల్‌లో రాయల్‌క్లబ్ కై కలూరు విద్యార్థుల స్కాలర్‌షిప్ మహోత్సవం ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఇంజరం గ్రామానికి చెందిన నృత్య గాయని దొండపాటి హేమ స్వాగత గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. 24 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.లక్షా 20 వేలు పంపిణీ చేశారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఇంటర్మీడియెట్, డిప్లమో, డిగ్రీ, బీటెక్ కోర్సులలో చదువుతున్న ప్రతిభ కనబరచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యఅతిథి రిటైర్డ్ జాయింట్ కమిషనర్ (స్టేట్ టాక్స్) సీతాలం రాంబాబు మాట్లాడుతూ రాయల్ క్లబ్ శాఖలు భవిష్యత్ తరాలను దృష్టిలోఉంచుకుని చేస్తున్న సేవలను కొనియాడారు. దాతలుగా వ్యవహరించిన డాక్టర్ సుధా బత్తుల విజయ్‌కుమార్, ఆర్.విజయ్‌కుమార్, యూ. నగేష్, పి.రామకృష్ణ, ఎస్.శ్రీనివాస్, సీహెచ్. విజయ్ కుమార్, వి.జైచంద్ర బి.స్వామిలను పలువురు వక్తలు ప్రశంసించారు. రాయల్ సర్వీసెస్ ట్రస్ట్ చైర్మన్ పి. పుల్లయ్య, కోశాధికారిజి.రామారావు, ఎస్.కృష్ణ, ప్రొఫెసర్ ఎస్.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి

ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: జిల్లా స్థాయిలో కైకలూరు జగనన్న గ్రీన్ విలేజ్ రోల్ మోడల్‌గా నిలుస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. ఏలూరురోడ్ జగనన్న గ్రీన్ విలేజ్ లబ్ధిదారులతో ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి నెలాఖరు నాటికి 1500 ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. లబ్ధిదారులు మూడు ఆప్షన్లలో ఒకదానిని ఎన్నుకుని నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. తక్కువ ఖర్చుతో ఆర్త నిర్మాణ సంస్థ ఇళ్లను నిర్మిస్తోందన్నారు. ఆసక్తి కలిగిన లబ్ధిదారులు ఎక్కువ మంది ముందుకొస్తే ఒకేసారి నిర్మించే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే గ్రీన్ విలేజ్‌లో రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం, తాగునీటి కుళాయిల కోసం రూ.కోట్లు ఖర్చుచేశామన్నారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, రాష్ట్ర మైనార్టీ సెల్ జాయింట్ సెక్రటరీ అబ్దుల్ హమీద్, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, వార్డు సభ్యులు తోట మహేష్, పిచ్చికల రమ్య, నాయకులు కన్నా రమేష్, షేక్ రఫీ పాల్గొన్నారు.



జగనన్న గ్రీన్ విలేజ్ లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్



సంతమార్కెట్ రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



పెరికెగూడెంలో డ్రెయినేజీ పనులు నిర్వహిస్తున్న దృశ్యం

రూ.6 లక్షలతో డ్రెయినేజీ పనులు

మండవల్లి: పెరికెగూడెంలో సర్పంచ్ పెరుమాళ్ల పద్మ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో డ్రెయినేజీ అభివృద్ధి పనులను ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) మంజూరు చేసిన రూ.6 లక్షలతో పనులు ప్రారంభించి నిర్వహిస్తున్నారు. గతంలో పాఠశాల వద్ద నిలిచి పోయిన పనులను తిరిగి ప్రారంభించారు. సర్పంచ్ పద్మ మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు పెరుమాళ్ళ సత్యనారాయణ పాల్గొన్నారు.

సంతమార్కెట్ రోడ్డు నిర్మిస్తాం

కై కలూరు: సంతమార్కెట్ నుంచి శ్యామలాంబ దేవాలయం వరకు సీసీ రోడ్డును ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చెప్పారు. ఈ రోడ్డులో వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారితో కలసి ఆదివారం ఎమ్మెల్యే పరిశీలించారు. మండల పరిషత్ నిధులు రూ.15 లక్షలు, పంచాయతీ నిధులు రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించాలన్నారు. పంచాయతీరాజ్ డీఈ సురేష్, ఏఈ సాదిక్ పాషాలు రోడ్డు నిర్మాణ కొలతలను తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వార్డు సభ్యురాలు పిచ్చికల రమ్య, నాయకులు నిమ్మల సాయి, తోట మహేష్, తులసి పూర్ణ పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు ప్రారంభం



తోట్లవల్లూరులో గోదాదేవి గ్రామోత్సవం



పామర్రులో ధనుర్మాసం సందర్భంగా గోదాదేవికి పూజలు చేస్తున్న భక్తులు



మండవల్లిలో నగర సంకీర్తనలో నిర్వాహకుడు చిట్టిబాబు తదితరులు

తోట్లవల్లూరు: స్థానిక రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకుడు విజయకుమార్ ఆచార్యులు, ఉగ్ర నరసింహాచార్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గోదాదేవికి ప్రత్యేక పూజలు, తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి గ్రామోత్సవం జరిగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి హరిగుప్తా, గుమ్మస్తా శ్రీనివాసరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

పామర్రు: స్థానిక విష్ణాలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని భక్తులు తాళ్లూరి శివరామకృష్ణయ్య కుమార్తు తాళ్లూరి పూర్ణచంద్రరావు బాలారత్నం దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో గోదాదేవి రంగ నాథ స్వామివార్ల విగ్రహాలకు బిందె తీర్థంతో అభిషేకాలు నిర్వహించారు. అర్చకుడు ఆర్.ప్రసాద్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. జమీ దగ్గుమిల్లి గ్రామంలోని సీతారామాంజనేయస్వామి ఆలయాల్లో ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు చౌదరి, కాకర్ల చంద్రావతి, వెంకటేశ్వరమ్మ, వేణుగోపాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



గుడివాడలో పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు అప్పలాచార్యులు

గుడివాడ టౌన్: స్థానిక జగన్నాథపురం పాటిమీద వేంచేసియున్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారి జన్మనక్షత్ర పూజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస మహోత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకుని ఈ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం తెలిపారు. 108 మంది దంపతులు, గోవింద మాలాదారుల భక్తబృందాలు ఈ పూజలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేదాంతం అప్పలాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు ప్రారంభం

ముదినేపల్లి రూరల్: మండలంలోని పలు వైష్ణవ ఆలయాల్లో ధనుర్మాస పూజలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ముదినేపల్లి పెదరామాలయం, గురజ వేణుగోపాలస్వామి, వడాలి శ్రీజగన్నాథ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గురజ ఆలయంలో అర్చకుడు రొంపిచర్ల తేజరామ్ ఆధ్వర్యంలో స్వామివారిని అలంకరించి పూజలు నిర్వహించారు. వడాలి శ్రీజగన్నాథస్వామి ఆలయంలో అర్చకుడు శ్రీనివాసాచార్యులు, సుభద్ర బలరామ సహిత స్వామివారిని అలంకరించి పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

నగర సంకీర్తన ప్రారంభం

మండవల్లి: ధనుర్మాసం ప్రారంభం నగర సంకీర్తన కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. స్థానిక షిర్డీ సాయిబాబా మందిరం నుంచి భక్తులు గ్రామంలోని ప్రధాన రహదారిలో బాబా ఫొటోతో, ఒకనికి భిక్షాటన చేయడానికి అనువుగా ఏర్పాటు చేశారు. మరి కొంత సేపటికి ఇంకొకరు జోలి తగిలించుకుని భిక్షాటన చేశారు. బాబాను పూజించి తమకు తోచిన బియ్యం తదితర సామగ్రి భిక్షగా వేశారు. నిర్వాహకులు గుడివాడ చిట్టిబాబు, యిన్నా వెంకటేశ్వరరావు, పయ్యావుల సత్యనారాయణ పాల్గొన్నారు.

సాంస్కృతిక కల్యాణ వేదిక ప్రారంభం

కలిదిండి: దేవాలయాల అభివృద్ధికి ముందుకొస్తున్న దాతలు అభినందనీయులని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కోరుకొల్లు వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో దాతల సాయంతో రూ.18 లక్షలతో నిర్మించిన సాంస్కృతిక కల్యాణ వేదికను ఆదివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఉపసర్పంచ్ చన్నంశెట్టి నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చన్నంశెట్టి సోమేశ్వరరావు, వర్రే జగన్నాథం ఛారిటబుల్ ట్రస్టు కార్యదర్శి చెన్నంశెట్టి కృష్ణ, అధ్యక్షుడు చీకటి లక్ష్మణరావు, నాయకులు తలారి వీరుళ్ళు, తోకల జగన్నాథం, మట్లపూడి రాంబాబు, చలమలశెట్టి లక్ష్మయ్య, వట్టూరి రామారావు, చన్నంశెట్టి మాతారావు, చన్నంశెట్టి రాజేష్, ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన

భాస్కరరావుపేటలో నూతంగా నిర్మిస్తున్న రామాలయానికి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) శంకుస్థాపన చేశారు. సర్పంచ్ గద్దె ఆనంద కుమార్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు తిరుమాని రమేష్, నాయకులు ముద్దం గాంధీ, అల్లూరి రంగరాజు, కోసూరి బాపిరాజు, కలిదిండి రంగరాజు, కౌరు సత్యనారాయణ పాల్గొన్నారు.



కోరుకొల్లులో కల్యాణ వేదికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

నేడు దత్తాశ్రమంలో కల్యాణోత్సవం

మండవల్లి: శ్రీ సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాల్లో భాగంగా శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆశీస్సులతో సోమవారం లోకుమూడి దత్తాశ్రమంలో ఉదయం 7.30 గంటల నుంచి స్వామి వారికి అభిషేకాలు, 9.38 గంటలకు స్వామి వార్షిక కల్యాణోత్సవాలు ప్రారంభమవుతాయని ఆశ్రమ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గురుజాడ ఉదయ్‌శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కల్యాణోత్సవం అనంతరం అన్న ప్రసాద వినియోగం నిర్వహించనున్నట్లు తెలిపారు.

209 మందికి వైద్య పరీక్షలు

కై కలూరు: స్థానిక మెడికేర్ ఆస్పత్రిలో ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. గుండె వ్యాధి నిర్ధారణ నిపుణులు డాక్టర్ కృష్ణ చాంద్, పోసిన మాధురి 209 మందికి ఈసీజీ, టూడి ఎకో, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఆహారపు జీవన ప్రమాణాల్లో మార్పులు గుండె వ్యాధికి దారి తీస్తున్నాయన్నారు. పోషకాహారం, అయిల్ పదార్థాలకు దూరంగా ఉండటం, ఉదయపు నడక వంటి పద్ధతులు పాటించాలని సూచించారు. ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ఉత్తమని తెలిపారు. కార్యక్రమంలో మెడికేర్ నిర్వాహకులు నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

500 మందికి కళ్లజోళ్లు పంపిణీ

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం తమిరిశ గ్రామంలోని ఉమా స్పిన్‌టెక్స్ ప్రాంగణంలో ఆదివారం ఉచిత కళ్లజోళ్ల పంపిణీ జరిగింది. పిన్నమనేని కోటేశ్వరరావు ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల నిర్వహించిన వైద్య శిబిరాల్లో 700 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 500 మందిని గుర్తించి ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ ట్రస్ట్ తరుపున నిర్వహిస్తున్న వైద్యశిబిరాల్లో అవసరమైన వారికి ఉచిత వైద్యాన్ని అందిస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని వైద్యశిబిరాలు నిర్వహించి వైద్య సేవలు మెరుగు పరుస్తామన్నారు. ట్రస్ట్ సభ్యులు డాక్టర్ పీఎస్ఆర్కే ప్రసాద్, నేత్రవైద్యులు డాక్టర్ షరీఫ్, కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణ వీరయ్య (బాబ్జి), తదితరులు పాల్గొన్నారు.



తమిరిశలో కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న పిన్నమనేని వెంకటేశ్వరరావు

సాగర తీరంలో పర్యాటకుల సందడి

కోడూరు: హంసలదీవి సాగరతీరం పర్యాటకులతో కళకళలాడింది. ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాలకు చెందిన యాత్రికులు ప్రత్యేక వాహనాల్లో తీరానికి తరలివచ్చి సందడి చేశారు. చిన్నారులు ఇసుకతిన్నెలపై కేరింతలు కొడుతూ ఉత్సాహంగా గడిపారు. యువత వివిధ ఆటలతో సరదాగా గడిపారు. పాలకాయతిప్ప మెరైన్ పోలీసులు, అటవీ అధికారులు పర్యవేక్షించారు.



బీచ్ వద్ద పర్యాటకుల సందడి

సబ్సిడీపై మినుము విత్తనాల పంపిణీ

గూడూరు: మినుము విత్తనాలను 80 శాతం సబ్సిడీపై రైతులకు ప్రభుత్వం ఇస్తోందని గూడూరు ఎంపీపీ సంగా మధుసూదనరావు అన్నారు. సబ్సిడీ మినుము విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం గూడూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. మంత్రి జోగి రమేష్ చొరవతో గూడూరు మండలానికి 100 క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయన్నారు. రూ.138 విలువ కలిగిన విత్తనాలను 80 శాతం సబ్సిడీపై అందిస్తున్నామని చెప్పారు. విత్తనాలు అన్ని ఆర్బీకేలలో అందుబాటులో ఉంచామని చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఫైజుల్ రహ్మాన్, వైఎస్సార్ సీపీ గూడూరు మండల కన్వీనర్ పర్లం పెదబాబు, ఏఓ శివప్రసాద్, వేము ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



మినుము విత్తనాలు అందిస్తున్న ఎంపీపీ మధుసూదనరావు

ఎమ్మెల్యే నానిని కలిసిన ఏలూరు జెడ్పీ చైర్‌పర్సన్



ఎమ్మెల్యే కొడాలి నానితో పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ

గుడివాడ టౌన్: పశ్చిమ గోదావరి జిల్లా చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)ని కలిశారు. ఆదివారం వెలమ వనసమారాధన కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన పద్మశ్రీ ఎమ్మెల్యే కొడాలి నానీని మర్యాదపూర్వకంగా కలిశారు. వెలమ సామాజికవర్గం వైఎస్సార్ సీపీకి అన్ని విధాలా సహకరిస్తుందని అన్నారు. పట్టణానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నానీని మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి చింతల భాస్కరరావు, పార్టీ నాయకులు ఘంటా ప్రసాదరావు, కుర్మా రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



పామర్రులో మాట్లాడుతున్న ఎంపీపీ దాసరి



వలివర్తిపాడులో కేక్ కట్ చేస్తున్న నిర్వాహకులు

గుడివాడ టౌన్(వలివర్తిపాడు): గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడు గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రముఖుడు కలపాల కిరణ్, గ్రామ యూత్ ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ప్రముఖ ప్రసంగీకులు రాజా క్రిస్టియన్ క్రీస్తు శుభ సందేశాన్ని అందించారు. తొలుత క్రిస్మస్ సూచికగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, నాయకులు వల్లూరిపల్లి సుధాకర్, చుండూరి శేఖర్, యూత్ సభ్యులు స్వరూప్, సాత్విక్, అఖిల్, ప్రశాంత్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

దైవ సేవకులకు..

తోట్లవల్లూరు: దైవ సేవకులకు క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మండలంలోని పెనమకూరు, చాగంటిపాడు శివారు ఆళ్లవారిపాలెం, కళ్లంవారిపాలెం గ్రామాల్లో పాస్టర్లకు క్రిస్మస్ కానుకలను పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, చాగంటిపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు ఆళ్ల సాంబిరెడ్డి, పెనమకూరు సర్పంచ్ నందేటి గంగాభవాని, ఎంపీటీసీ సభ్యుడు మరీదు మధుబాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

పెదమద్దాలి(పామర్రు): మండలంలోని పెదమద్దాలి గ్రామంలో సెయింట్ పాల్‌చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పేదలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. చర్చి పాస్టర్ సమ్మంగి కృష్ణపాల్ మాట్లాడుతూ స్థానికులు కంభం సీతారామశాస్త్రి జ్ఞాపకార్థం కంభం నిర్మలమ్మ నిరుపేదలైన వితంతువులకు చీరలను పంపిణీ చేశారన్నారు. క్రీస్తు విశ్వాసులు సమ్మంగి నరేష్, స్థానికులు పాల్గొన్నారు.

ఏసు క్రీస్తు బోధనలు అనుసరణీయం

పామర్రు: ఏసు క్రీస్తు బోధనలు అనుసరణీయమని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక సచివాలయం-1 ప్రాంగణంలో ఐక్య క్రిస్మస్ వేడుక కార్యక్రమం పామర్రు టౌన్, పామర్రు నియోజకవర్గ క్రైస్తవ సంఘ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమం కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తోందని అన్నారు. రానున్న కాలంలో మరలా సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉన్నదని అన్నారు. గ్రామ సర్పంచ్ కె.కస్తూరి, ఏఎంసీ డైరెక్టర్ కూసంపెద వెంకటరెడ్డి, పాస్టర్స్ సంక్షేమ సంఘ అధ్యక్షుడు సాల్మన్ కొల్లాబత్తుల, రెవరెండ్ డాక్టర్లు వి.పరిశుద్ధరాజు, కేజే విక్టర్ పాల్, వై సంగీతరావు, టీ పీటర్ సాల్మన్, జి.కృపాసాగర్, కె.సువర్ణరాజా, ఎస్.విజయ్‌కుమార్, టి.ఎలీషా, కె.శ్రీనివాస్, సునీల్, చంటిబాబు, ఎస్.శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాలు ప్రారంభం

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ షష్ఠి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా స్వామివారిని పెండ్లికుమారుడిగా శ్రీవల్లీదేవసేన అమ్మవార్లను పెండ్లికుమార్తెలుగా ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ముస్తాబు చేశారు. తొలుత స్వామివారికి సహాయ కమిషనర్ నేల సంధ్య, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి ఉత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. స్వామి, అమ్మవార్లకు మార్గశిర శుద్ధ షష్ఠి సందర్భంగా సోమవారం రాత్రి స్వామి అమ్మవార్ల దివ్య కల్యాణ మహోత్సవం జరుగుతుందని సహాయ కమిషనర్ తెలిపారు. ఇందులో పాల్గొనే దంపతులు రూ.1516 రుసుముగా చెల్లించాలన్నారు. సంప్రదాయమైన దుస్తులు మాత్రమే ధరించి కల్యాణంలో పాల్గొనాలని కోరారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వర రావు (డీఎన్నార్) దంపతులు సోమవారం తెల్లవారుజామున స్వామివారి పుట్టలో పాలు పోసి ఉత్సవాల్లో పాల్గొంటారన్నారు.



స్వామి,అమ్మవార్లను దర్శించుకునేందుకు క్యూలో భక్తులు

పలువురికి ఎమ్మెల్యే పరామర్శ



భద్రిరాజుపాలెంలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

తోట్లవల్లూరు: ఆపదలో ఉన్న వారికి వైఎస్సార్ సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని భద్రిరాజుపాలెం, చాగంటిపాడు శివారు పిల్లివానిలంకలో ఆదివారం ఆయన పర్యటించారు. భద్రిరాజుపాలెంలో ఇటీవల మృతి చెందిన ఆళ్ల శ్రీరామ్‌రెడ్డి (70), వల్లూరు సముద్రాలు (90), పిల్లివానిలంకలో పిల్లి మాతయ్య (70) కుటుంబాలను ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పరామర్శించి, ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ఈ సందర్భంగా సూచించారు. జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, భద్రిరాజుపాలెం సర్పంచ్ కొక్కిలిగడ్డ హేమలత, పీఏసీఎస్ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ చాగంటి తిరుమలరెడ్డి, సచివాలయ కన్వీనర్ మండేపూడి శివరామిరెడ్డి, పార్టీ నాయకుడు ఆళ్ల సుధాకరరెడ్డి పాల్గొన్నారు.